# కాల సర్పయోగము (దోశము) - వివరణ - నివారణ

- జ్యోతిష్య రత్న డా॥ వీరమనేని వేణుగోపాల్ రావు

కాల సర్పయోగము (దోశము) జాతక చక్రంలో రాహువు మరియు కేతువులు ఉండే స్థానాలను బట్టి ఏర్పడును.

కాలసర్పయోగంను గురించి తెలుసుకునే ముందు రాహు కేతువుల వృత్తాంతంను సంక్షిప్తంగా తెలుసుకోవడం మంచిది.

సింహిక కష్యపుల కుమారుడు రాహువు రాక్షస సమూహానికి చెందినవాడు. పాలసముద్రం మదించినప్పుడు లబించిన అమృతంను శ్రీమహా విష్ణువు మోహిని రూపంన వచ్చి దేవతలకు మాత్రమే పంచడాన్ని రాహువు గ్రహిస్తాడు. రాహువు కామరూపుడై దేవ గుణములలో చేరిపోయి అమృతం సేవించడానికి నిరీక్షించడాన్ని సూర్య చంద్రులు గ్రహించి మహావిష్ణువుకు చెప్పే లోపుగ రాహువు అమృతం సేవిస్తారు. అది గ్రహించిన విష్ణువు చక్రంను ప్రయోగిస్తాడు. చక్రం మీదికి వస్తున్న విషయం గ్రహించి సర్పంగ మారి విషం కక్కూతూ పారిపోతుంది. విష్ణుం చక్రం ఆ సర్పముగ మారిన రాహును రెండు ముక్కలుగా ఖండిస్తుంది. రెండు ముక్కలుగా విడివడినను అమృతపానంచే జీవించి ఉంటాడు. రవి చంద్రుల వలననే జరిగినది కదా అని వారిపై ప్రతికారం తీర్చుకుంటానని శపదం చేయును.

రాహువు దేవతా గణాలు సయితం చేరుకోలేని తారకగ్రహ బగాన్ని చేరి తలక్రిందులుగా రెండు ముక్కలై అర్ధశరీరంతో (తల బాగం) సత్య లోకానికి పోయి బ్రహ్మను వేడుకోని నిజ రూపం లేకున్నను గ్రహాది సత్యాన్ని పొందుతాడు. చాయా గ్రహాలుగా నీదేహంలో రెండుబాగాలు రాహువు మరియు కేతువు అనే పేరుతో విశ్వంలో వక్ర గతిలో సంచరించమని బ్రహ్మ వరమిస్తాడు.

మేష రాశి నుండి మీన రాశి వరకు ఏ ఆటంకం లేకుండ రాహువు మరియు కేతువులు విశ్వంలో చెరోక వైపుగ సమాన దూరంలో వక్రగతిలో తిరుగేటట్లు బ్రహ్మ అనుమతినిస్తాడు.

రాహువు మంత్ర కారకుడు కేతువు సిద్ధికారకుడు వీరు ఇరువురు బలంగ ఉన్నప్పుడు ప్రజాసాఫల్యము మంత్ర ఫలితం లభిస్తుంది.

జాతక / రాశి చక్రంలో రాహువు మరియు కేతువు ఉండే స్థానాలు ఆధారంగ నిర్ణయించేది కాలసర్పదోశం లేక కాల సర్పయోగం.

ఈ యోగం / దోశం ఏర్పడు విధానం -

శ్లో॥ అగ్రే రాహు: రథౌకేతు మద్యే షడ్ర హౌతథా !

యతికాల సర్వాఖ్య యోగాయా నృప రాష్ట వినాశనం ॥

అగ్రే కేతు : రథౌరాహు గర్బస్తే గుప్తకే ఆదా । యతి అపసర్య కాలసర్ప దోశయా

నృపాణం సమరణం భవేవ॥

జాతక చక్రంలో రాహువు మరియు కేతువు మినహా మిగత ఏడు గ్రహాలు రాహువు కేతువుల మద్య ఉన్నట్లయ్యేతే ఏర్పడేది కాలసర్పదోశం.

రాహువును మొదలు పెట్టి కేతువు వరకు మద్యలో మిగతా 7 గ్రహాలు ఉన్నప్పుడు ఏర్పడు దోశంను సవ్యకాలసర్ప దోశం అని అందురు. కేతువు నుండి ప్రారంబించి రాహువు వరకు మద్యలో మిగతా ఏడు

గ్రహాలున్నప్పుడు దోశంను అపసవ్య కాల సర్ప దోశం అని అందురు.

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం రాహు కేతువులను ఒక సర్పంగ బావించి రాహువు సర్పం తల బాగంగాను కేతువును సర్పం తోక బాగంగాను పరిగణలోనికి తీసుకుందురు. తల భాగమైన రాహువును ప్రారంభించి గ్రహస్థానాలను పరిశీలించి సవ్యకాలసర్ప దోశంగా నామకరణం చేసినారు.

మిగతా గ్రహాలు అన్నియు రాహువు కేతువు మద్యన ఉండటమేగాక రాహువు నుండి అష్టమ (8) స్థానంలో రవి యున్నను లేక చంద్రుడున్నను కాలసర్పదోశం అందురు.

**కాలసర్పదోశాలు రకాలు :** జాతక చక్రంలో రాహువు ఉన్న స్థానంను బట్టి కాలసర్ప దోశంను 12 రకాలుగా విభజిస్తారు.

1. **అనంత (వీపరీత) కాల సర్పయోగం :** రాహువు లగ్నంలో ఉండి మిగతా ఏడు గ్రహాలు రాహు – కేతు మద్యలో ఉన్నట్లయితే ఏర్పడు దోశమిది.

   లగ్నం అనగా తనుబావము ఇందులో రాహువు ఉన్నందున శారీరక రుగ్మతలు, దీర్ఘకాలిక అనారోగ్యం సప్తమమున కేతువు ఉండి శుభగ్రహాలన్ని రాహువు కేతువుల మద్యలో ఉండినందున వైవాహిక జీవితంలో సమస్యలు రావచ్చును. ఈ దోశం 27 సంవత్సరంల వరకు ఉంటుంది.

2. **గుళిక కాలసర్పయోగం :** రాహువు ద్వితీయ మందు కేతువు అష్టమ మందు ఉండే మద్యలో మిగతా గ్రహాలున్నప్పుడు ఏర్పడు దోశం.

   రాహువు ద్వితీయ (దన) బావమందు ఉన్నందున కుటుంబంలో ఆర్థిక పరమైన సమస్యలు రావచ్చును తొందరపాటు ఉద్రేకం లాంటివి కనిపించును. ఆరోగ్యం సమస్యలు కూడ వచ్చు అవకాశం ఉంది.

   ఈ దోశ ప్రమాణ కాలం 33 సవంత్సరముంటుంది.

3. **వాసుకి కాల సర్ప యోగము :** రాహువు తృతీయమందు కేతువు నవమందు ఉండి మద్యలో మిగతా ఏడు గ్రహాలున్నప్పుడు ఏర్పడు దోశం.

   రాహువు తృతీయ (భాతృ / సోదర) బావమునందు ఉండి శుభగ్రహాలన్ని రాహు – కేతువుల మద్యలో ఉన్నందున సహోదురుల మద్య, బందువుల మద్య తగాదాలు బాగ్యస్థానం నందు కేతువు ఉండినందున ఈ దోశముచే వ్యాపారం, ఉద్యోగంలో సమస్యలు, అదృష్టం కలిసిరాదు, సమాజంలో గౌరవం కోల్పోవుదురు. సంప్రదాయాలంటే ఇష్టం ఉండదు.

   కాలప్రమాణం 36 సంవత్సరములు.

4. **శంఖ పాల కాలసర్ప దోశము / యోగం :**

   రాహువు నాల్గవ స్థానం నందు కేతువు దశము స్థానందు ఉండి మిగతా గ్రహాలన్ని ఈ రెండింటే మద్యలో ఉన్నప్పుడు ఏర్పడు యోగము.

   రాహువు మాతృస్థానం నందు ఉన్నందున మాతృమూలక సమస్యలు, స్థల గృహ వివాదములు ఏర్పడును. సంతానం అనారోగ్య సమస్యలలో భాదపడును.

   రాజ్యబాగము నందు కేతువు ఉండి కాలసర్పయోగం ఏర్పడిన వారికి రాజకీయ పలుకుబడి బాగుంటుంది.

   ప్రమాణ కాలం – 42 సంవత్సరములు.

5. **పద్మకాల సర్పయోగము :** రాహువు పంచమ స్థానం నందు కేతువు ఏకదశస్థానం నందు ఉండి మిగతా గ్రహాలన్ని ఈ రెండి మద్యలో ఉన్నప్పుడు ఏర్పడుయోగము.

రాహువు పుత్రస్థానం నందున్నందున ఈ దోశం గల వారికి సంతాన విషయంలో ప్రేమ విషయంలో సమస్యలు వస్తాయి స్నేహితుల వలస సమస్యలు రావచ్చు. వ్యాధి సంబంవించినట్లయితే త్వరగ తగ్గదు. కాల ప్రమాణం 48 సంవత్సరము.

6. **మహ పద్మకాల సర్పయోగము** – రాహువు షష్టమ స్థానంలో కేతువు ద్వాదశ స్థానంలో ఉండి మద్యలో మిగతా గ్రహాలన్ని ఉన్నప్పుడు ఏర్పడు యోగము.
రాహువు ఋణ / శుతృ బావమందున్నప్పుఉ ఈ దోశం ఏర్పడినందున అనారోగ్యం, ఋణ మరియు శతృ సమస్యలు. రాజకీయ నాయకులకు మాత్రం కలసి వస్తుంది.
కాలప్రమాణం 58 సంవత్సరములు.

7. **తక్షక కాల సర్పయోగము :** రాహువు సప్తమందు కేతువు లగ్నముందుండి మిగతా గ్రహాలన్నియు మద్యలో ఉన్నప్పుడు ఏర్పడుయోగం.
కళత్ర స్థానం (భార్య లేక భర్త) స్థానం నందు రాహువు ఉన్నప్పుడు ఏర్పడిన దోశమయినందున జీవిత బాగస్వామి వలన ఇబ్బందులు, వ్యాపారంలో నష్టం, వివాహం జరుగదు జరిగినను ఆలస్యంగ జరుగవచ్చు లేక విడిపోవుదురు. ఇతరుల వ్యక్తిగత విషయాలలో జోక్యం చేసుకుంటారు. కాల ప్రమాణం 27 సంవత్సరములు.

8. **కర్కోటక కాలసర్పయోగము :** అష్టమ మందు రాహువు ధ్వితీయంలో కేతువు ఉండి మధ్యలో మిగతా గ్రహాలున్నందున ఏర్పడు దోశం రాహువు ఆయస్థానందున ఉండి ఈ యోగము ఉన్నందున భార్యభర్తల మధ్య తగాదాల వలన, ప్రయాణంలో ప్రమాదముల వలన భయం. అధిక కోపం వలన శతృవులు పెరగడం జరుగును. అసాయుక కార్యక్రమాలలో పాల్గోనడం, పిత్రారిజతం రాక పోవడం లాంటివి జరుగును.
కాల ప్రమాణం 33 సంవత్సరములు.

9. **శంఖ చూద కాల సర్ప యోగము :** నవమ స్థానంలో రాహువు తృతీయంలో కేతువు ఉండి మిగతా గ్రహాలు మద్యలో ఉన్నప్పుడు ఏర్పడు యోగం / దోశం.
పితృ లేక భగ్యస్థానంలో రాహుఉన్నప్పుడు ఈ దోనం ఏర్పడుతున్నందున తండ్రి వలన సమస్యలు నాస్తికత్వము, అబద్ధాలు చెప్పడం లాంటివి చేయును.
ప్రమాణ కాలం – 36 సంవత్సరములు.

10. **ఘటక కాల సర్పయోగము :** దశమములో రాహువు చతుర్ధ స్థానంలో కేతువు ఉండి మధ్యలో మిగతా గ్రహాలున్నందున ఏర్పడు యోగము. రాజ్యలేక కర్మ భావములో రాహు ఉండినందున ఉద్యోగంలో వ్యాపారంలో సమస్యలు. ప్రభుత్వ మరియు న్యాయపరమైన చిక్కులు ఏదుర్కొంటారు. పై అధికారుల వలన వేదింపులు, సమస్యలు ఎదుర్కొనవచ్చును. ఇతరుతో మంచి సంబంధాలు పెట్టుకోరు.
ప్రమాణకాలము 42 సంవత్సరములు.

11. **విషక్త కాలసర్పయోగము** – రాహువు ఏకాదశమ స్థానంలో కేతువు పరిచయంలో ఉండి మిగతా ఏడు గ్రహాలు మధ్యలో ఉన్నప్పుడు దోశము. లాభస్థానంలో రాహువు ఉండి దోశప్రబావానికి లోనవుతున్నవారు వ్యాపారంలో సమస్యలు, సంచారం అధికం, ఒకే ప్రదేశంలో స్థిరత్వం ఉండదు. సంతానం వలన సమస్యలు రావచ్చు. జీవితం ద్వితీయార్థం బాగుంటుంది.
ప్రమాణ కాలము 48 సంవత్సరములు.

12. **శేషనాగ కాల సర్పయోగము** – ద్వాదశము స్థానంలో రాహువు షష్టమ స్థానంలో కేతువు ఉండి మిగతా గ్రహాలన్నియు మద్యలో ఉన్నప్పుడు ఏర్పడే యోగము. వ్యయస్థానంలో ఉన్న రాహువుతో ఈ కాల సర్పయోగం

ప్రారంభమవుతున్నందున ఖర్చులదికం, శతృవుల వలన సమస్యలు, న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొందురు. ప్రమాణకాలం – 58 సంవత్సరము.

రాహువు ఉన్న స్థానంను బట్టి వచ్చే సమస్యలుగాక కొన్ని ఇతర సమస్యలు వచ్చు అవకాశం కలదు.

రాహు మరియు కేతువు మహాదశలయందు మరియు అందర్ధగల యందు అధికంగ బాదపడుదురు. ఉద్యోగం సంపాదన ఉన్నను వివాహం ఆలస్యంగ జరుగును జరిగినను వివాహ జీవితం సంతోషకరంగ ఉండకపోవచ్చు.

తల్లి దండ్రులు సంపాదన పరులైనప్పటికి, ధనవంతులైనప్పటికి ఈ దోశం ఉన్నవారిలో కొందరి పిత్రార్జితం అనుభవించే అదృష్టం ఉండదు. ప్రతి పనిలో ఆలస్యం, ఆటంకం, అపజయాలను ఎదుర్కొనును.

కొన్ని సందర్భాలలో ఈ దోశ జాతకులు ఆత్మహత్య చేసుకోవాలనే బావన అధికం భార్య భర్తలు విడిపోవడం. వ్యాధులు త్వరగా నయం కాకపోవడం జరుగును మానసిక వత్తిడి అధికం, వృత్తి ఉద్యోగంలో మార్పు ఇతర యోగాలు బాగుండి ఆస్థి ఉండినను సుఖపడే అవకాశం తక్కువ.

ఈ దోశం కర్మపలంను బట్టి సంబవిస్తుంది. తనకు అనుకూల లగ్నంలో పగవాడిని పుట్టించి ప్రతీకారం తీర్చుకుంటుంది. మానసిక ఆందోళన, ఇతరులను నమ్మకపోవడం అనవసర విషయాల గురించి ఆందోళన చెందడం జరుగును. ఇతరుల సహాయం లభించక బాదపడుతూ. కాల సర్పదోశం ఉన్నవారందరికి సమస్యలురావు. మిగతా యోగాలు దశలు బాగున్నట్లయ్యితే కాలసర్పయోగం ప్రభావం ఉండదు.

**1980 వ సంవత్సరం తదుపరి పుట్టిన వారిలో పుట్టిన తేది ప్రకారం కాలసర్పదోశం కలిగినవారు.**

1980 వ సంవత్సరంలో జనవరి 5 నుండి 25 మధ్యలో, ఏప్రిల్ 11 నుండి 26 మధ్యలో, మే 9 నుండి 23 మధ్యలో, సెప్టెంబర్ 5 నుంచి 21 మధ్యలో, అక్టోబర్ 3 నుండి 18 మధ్యలో, అక్టోబర్ 30 నుండి డిశంబర్ 12, మరియు డిశంబర్ 24 నుండి డిశంబర్ 31 మధ్యలో జన్మించినవారు.

1981 వ సంవత్సరంలో జనవరి 1 నుండి 8, 21 నుండి 26 ఆగష్టు 27 నుండి సెప్టెంబర్ 11, సెప్టెంబర్ 23 నుండి అక్టోబర్ 9 వరకు, అక్బోర్ 20 నుండి నవంబర్ 5 వరకు, నవంబర్ 17 నుండి డిశంబర్ 2 వరకు, డిశంబర్ 14 నుండి 22 మధ్యల జన్మించిన వారికి కాలసర్పదోశం ఉండే అవకాశం ఉన్నది.

1982 – ఆగష్టు 17 – 28, సెప్టెంబర్ 12–26, అక్టోబర్ 9–22, నవంబర్ 6–20.

1983 – జులై 13–21, ఆగష్టు 3–17, సెప్టెంబర్ 1–14, సెప్టెంబర్ 27 – అక్టోబర్ 11, అక్టోబర్ 14 – నవంబర్ 7, నవంబర్ 20–27.

1985 – జనవరి 18–28, ఫిబ్రవరి 12–26, మర్చి 10–25, ఏప్రిల్ 6–15, డిశంబర్ 8–23.

1986 – జనవరి 5–19, పిబ్రవరి 1–16, ఫిబ్రవరి 28 – మార్చి 15, మార్చి 28 – ఏప్రిల్ 11, సెప్టెంబర్ 18–20, అక్టోబర్ 30 – నవంబర్ 13, నవంబర్ 26 –డిశంబర్ 11, డిశంబర్ 24–31.

1987 జనవరి 1–7, జనవరి 20 – ఫిబ్రవరి 3, నవంబర్ 17 – డిశంబర్ 1, డిశంబర్ 14–28.

1988 జనవరి 16–21,

1991 ఫిబ్రవరి 12–27, మార్చి 12–26, ఏప్రిల్ 8–11.

1995 నవంబర్ 1–7, నవంబర్ 20 – డిశంబర్ 4, డిశంబర్ 16–30.

1996 జనవరి 12–26, పిబ్రవరి 8–22

1997 ఫిబ్రవరి 1612, ఫిబ్రవరి 24 – మార్చి 11, మార్చి 24–26.

1998 ఏప్రిల్ 1–9, ఏప్రిల్ 22 – మే 6, మే 19–31, జూన్ 15 – 30, జులై 13 – 27, ఆగష్టు 10–23, సెప్టెంబర్ 6–17.

2000 ఫిబ్రవరి 14–9, మార్చి 2–13, మార్చి 30 – ఏప్రిల్ 13, ఏప్రిల్ 26 – మే 11, మే 23 – జూన్ 7, జులై 17–30.

## కాలసర్ప దోశం – నివారణ :

పైన పేర్కొన్న విదముగ జాతక చక్రం ప్రకారంగాని, జన్మతేదీల ప్రకారంగాని కాల సర్పదోశం కలిగిన వారు దోష ప్రభావం తగ్గించుకోని శుభ ఫలితాలు సాధించుటకు కొన్ని నివారణ చర్యలు చేయడం మంచిది.

రాహుకేతు గ్రహంలకు విడివిడిగా జపం చేయించి ఆయా గ్రహదానములు చేయవాలయును. రాహువుకు ప్రీతికరమైన గోమేదికంను కేతువుకు ఇష్టమైన వైదూర్యం ఒకే ఉంగరంలో పోదిగి మద్య వ్రేళికి వెండి లేక అష్టదాతువుతో చేసిన ఉంగరంను దరింపవలెను. బెల్లము నవ్వుల ఉండలను పారే నీటిలో వేయవలయును రాహువుకు సంబంధించి మినుములు (పొట్టుతో) కేతువుకు సంబందించి ఉలువలను బ్రహ్మణునికి దానం చేయవలయును. రాహువుకు సంబంధించి బుధ, శనివారములలోగాని ప్రతి రోజుగాని రాహుమంత్రం 108 పర్యాయములు పఠించవలయును.

॥ ఓం నాగ ధ్వజాయ విద్మహే పద్మహాస్తాయ ధీమహీ: తన్నోరాహు ప్రచోదయాత్॥ కేతువుకు సంబంధించి ప్రతి రోజుగాని లేక ప్రతి మంగళ శనివారంలో కౌమ మత్రం 108 పర్యాయాలు పఠించవలెను.

॥ ఓం అశ్వధ్వజాయ విద్మహే శూల హస్తాయ ధీమహీ : తన్నో: కేతు: ప్రచోదయాత్॥

గోకుదికం మరియు వైదూర్యం కోనేస్థితిలో లేనివారు వెండితో సర్వాకారపు ఉంగరంను చేయించి చిటికెన వ్రేళికిగాని మద్య వ్రేళికిగాని దరింపవచ్చు.

పైన వివరించిన నివారణ చర్యలన్ని మన గృహంలోగాని, సమీపంలోని దేవాలయంలోగాని చేయవచ్చును. ఇవియేగాక ఇతర కొన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేయవలయును.

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తికి వెళ్ళి కాలసర్పదోశ నివారణ ప్రజ చేయించడం చాల శ్రేష్టం. తదుపరి అమ్మవారిని దర్శించి కుంకును పూజ చేయ్యాలి. తమిళనాడులోని తిరునాగేశం (రాహు దేవాలయం)లో ఆవుపాలతో రాహుకాలంలో, వైదీశ్వరన్ కోయల్ (కుజక్షేత్రం)లో అభిషేకంతో తరువాత కేతు పెరుంబారి (కేతు క్షేత్రం) దర్శించి ఆవు నెయ్యితో దిపారాధన చేయ్యాలి.

మహారాష్ట్రలో నాసిక్ తృయాబకేశ్వర్ వద్ద కూడ పూజలు చేయవచ్చు. జాతక చక్ర రిత్యాగాని జనన తేది ప్రకారం కాలసర్పదోశం ఉందని తెలిసిన వెంటనే పైన వివరించిన నివారణ చర్యలు చేయవలసిన అవసరం లేదు. కాలసర్పదోశం వలన వచ్చు సమస్యలు అనుభవంలోకి వచ్చినప్పుడు మాత్రమే నివారణ చర్యలకు ఉపక్రమించాలి.

ఎవ్వరైన పురోహితులు, జ్యోతిష్యులు కాలసర్ప దోశం పేరుతో ఆర్థికంగ బలపడానికి దనసంపదన కోరికతో రకరకాల పూజలు అభిషేకంల పేరుతో అమాయకులైన ప్రజలను బయపెట్టివారు గలరు. కావున సమస్యల తీవ్రతను బట్టి మరొక వ్యక్తి సలహా నిర్ణయం తీసుకోవాలి.

❋ శుభం ❋